## ఉపాధ్యాయ సంఘాలు మార్గదర్శకంగా నిలవాలి.

**విద్యాప్రమాణాల పెంపుకు కృషి చేయండి.**

**రాష్ట్ర మైనార్టీ సంక్షేమం మరియు న్యాయ శాఖామాత్యులు ఎన్ఎండి ఫరూక్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10:**నంద్యాల.... ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంపొందించేలా కృషి చేయాలని అలాగే ఉపాధ్యాయ సంఘాలు విద్యాప్రమాణాలను పెంపొందించటానికి పాటు పడాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ మరియు న్యాయశాఖామాత్యులు ఎన్ఎండి ఫరూక్ కోరారు. రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ, రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ సంఘాల కాలెండర్లను, డైరీలను మంత్రి ఫరూక్ శనివారం తన నంద్యాల క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు మార్గదర్శక ధోరణితో విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో భాషోపాధ్యాయ సంస్థ నంద్యాల జిల్లా అధ్యక్షులు కన్నయ్య, కార్యదర్శి వుశేన్ మియ్యా, సంఘనాయకులు వెంకటరాముడు, నబీసా, దామోధర్ ,నరేంద్ర,రఫీ, హబీబుల్లా, రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ సంఘనాయకులు అన్నెం శ్రీనివాసరెడ్డి, శేషఫణి, డా.నీలం వెంకటేశ్వర్లు, మాబుబాష తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10:**

వైసీపీ నేతలువైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నేటి ఉదయం 11.30 గంటలకు నంద్యాల లోని వై.యస్.ఆర్.సి.పి జిల్లా కార్యాలయం నందు జిల్లా స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం వైఎస్సార్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షత నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని విభాగాల నుండి ఆయా కమిటీల కార్యవర్గ సభ్యులను నియమించి పార్టీ సంస్థాగతంగా మరింత బలంగా నిర్మాణం చేసేందుకు కృషి చేయాలని, అందుకు జిల్లా, నియోజక వర్గ ఇంచార్జులు, రాష్ట్ర స్థాయి నేతలు నిరంతరం శ్రమించాలని మరోసారి రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాలని, వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి గా చేసుకోవాలని



జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, వైసీపీ నేతలు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఆయా నియోజక వర్గాల వారిగా చేపడుతున్న పార్టీ కి సంబంధించిన నిర్మాణాత్మక వ్యవహారాలను నేతలు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు, జిల్లా అధ్యక్షుడి సూచనల మేరకు పార్టీ కార్యక్రమాలను చేపడుతూ ముందుకు తీసుకెళ్తామని నియోజక వర్గ ఇంచార్జులు పేర్కొన్నారు. నెలలోపు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పూర్తి స్థాయి కమిటీలను నియమించి, వారికి గుర్తింపు కార్డులు అందజేయడం జరుగుతుందని వైసీపీ నేతలు తెలియజేశారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా పార్లమెంట్ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, లబ్బీ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, , రాష్ట్ర మాజీ మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, వైసీపీ నేతలు బుడ్డా శేషిరెడ్డి, శిల్పా భువనేశ్వర రెడ్డి, చల్లా మధుసూధన్రెడ్డి, జిల్లా ఐటీ వింగ్ జగన్మోహన్ రెడ్డి, చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి,రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి దేశం సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయినాథరెడ్డి, రామలింగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, జిల్లా , నంద్యాల జిల్లా పరిధిలోని వివిధ విభాగాల కార్యవర్గ నేతలు, సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ సీఎంతో చంద్రబాబు చీకటి ఒప్పందం

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10:**

వైసీపీ నేతలుతెలంగాణ సీఎంతో రాయల సీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిలిపివేసే చీకటి ఒప్పందం చేసుకొన్న చంద్రబాబు రాయలసీమ ద్రోహి అని వైసీపీ నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయంలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిలిపివేతపై అలాగే రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్ట్ గురించి వైసీపీ నేతలు మాట్లాడారు.మీడియా సమావేశంలో రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాంజేంద్రనాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, వైసీపీ నేతలు మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకు తన రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పోతిరెడ్డిపాడు వద్ద రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేసేందుకు తనకు సహకరించాడని చెప్పడం జరిగిన నేపథ్యంలో తన ప్రాంతానికి అన్యాయం చేస్తున్న లోపాయికారి ఒప్పందాన్ని చేసుకున్న రాయలసీమ ప్రాంతానికి చెందిన రాష్ట్ర ముఖ్యమంత్రి రాయలసీమ ప్రజలకు ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి తనరాష్ట్ర ప్రయోజనాలపై ఉన్న శ్రద్ధ మన సీఎంకు ఎందుకులేదో చెప్పాలన్నారు. రాయలసీమ ప్రాంతానికి ద్రోహం చేసిన చంద్రబాబు ఇంత వరకు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు నిలిపి వేయడానికి గల కారణాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాయలసీమ ప్రాంతంలో ఉన్న టీడీపీ నాయకులతో మాట్లాడించడం సరికాదన్నారు. ఈ విధంగా మాట్లాడుతున్న రాయలసీమ టీడీపీ నేతలు తమ ప్రాంత ప్రజలకు అన్యాయం చేసిన వారవుతారని చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్ట్ను ఆపేస్తానని చంద్రబాబు ఎందుకు కమిట్ అయ్యారో ప్రజలకు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఒప్పందం వల్ల చంద్రబాబుకు కలిగే ప్రయోజనాలు ఏమిటన్నది ప్రశ్నగా మిగిలిందన్నారు. ఇద్దరు సీఎంల మధ్య జరిగిన చీకటి



ఒప్పందాన్ని ప్రజలకు బహిర్గతం చేయాలని కోరారు. దాదాపుగా పూర్తి కావచ్చిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు నిలిపివేయాల్సి వచ్చిందో చెప్పాలన్నారు. ఈ ప్రాజెక్ట్ను నిలిపి వేయడం వల్ల రాయలసీమ ప్రాంత ప్రజలు, రైతాంగం తీవ్రనష్టానికి గురికావల్సి వస్తుందని తెలిపారు. చంద్రబాబు చేసుకున్న చీకటి ఒప్పందం బహిర్గతం కావడంతో దిక్కుతోచని పరిస్థితిలో తమ నేతలను ముందుకు తోస్తూ వారిచే మాట్లాడిస్తున్నారని అన్నారు. అయితే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సీఎం చంద్రబాబు ఖండించలేదంటే అందులో అని జక్షఇ దాగిఉన్నదన్నది సత్యం తేటతెల్లమవుతుందని పేర్కొన్నారు. నీకు 15వేలు, 18వేలు అని నాడు ఎన్నికల నేపథ్యంలో ప్రజల మధ్యలోకి వెల్లి ఊదరగొట్టిన టీడీపీ నేత ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... వైఎస్ జగన్మోహన్రెడ్డి రాజకీయ లబ్ధికోసం ఈ విషయాన్ని ప్రస్తావించారనడం హాస్యాస్పందంగా ఉందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపి వేయడం వల్ల కలిగే నష్టాలను, అలాగే రాయలసీమ మరియు రాష్ట్రంలో నాడు వైఎస్సార్ మరియు వారి తనయుడు చేపట్టిన ప్రాజెక్టను నేడు టీడీపీ ప్రభుత్వం ఎందుకు కొనసాగించలేదో వాటి వల్ల కలిగే నష్టాలను వివరించడం జరిగింది. తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల పథకం గురించి చెప్పిన మాటలను ఖండించలేదంటే చంద్రబాబు నిజాన్ని ఒప్పుకున్నట్లేనని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకన్నా చంద్రబాబు నాయుడుకు ఉన్న స్వప్రయోజనాలు ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఈ సమావేశంలో నంద్యాల జిల్లా పార్లమెంట్ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, , రాష్ట్ర మాజీ మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, వైసీపీ నేతలు బుడ్డా శేషిరెడ్డి, శిల్పా భువనేశ్వర రెడ్డి, చల్లా మధుసూధన్రెడ్డి, జిల్లా ఐటీ వింగ్ జగన్మోహన్ రెడ్డి, చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి,రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి దేశం సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయినాథరెడ్డి, రామలింగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతిభ క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన తాటికొండ బుగ్గ రాముడు.

**వైయస్సార్ నగర్,టిడిపి 38వ వార్డు ఇన్చార్జ్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10:** నంద్యాల పట్టణంలోని వైయస్సార్ నగర్ 38వ వార్డు టిడిపి కార్యాలయంలో ప్రజా ప్రతిభ నూతన సంవత్సర క్యాలెండరను తాటికొండ బుగ్గ రాముడు మరియు కార్యకర్తలు వడ్డే నాగేంద్ర ఇమామ్ హుస్సేన్, మహేష్ బాబు ఆవిష్కరించారు. ప్రజా ప్రతిభ దినపత్రిక ప్రతిరోజు నిజాయితీగా నిష్పక్షపాతంగా, ప్రజా ప్రతిభ దినపత్రిక ప్రజలపక్షంగా వార్తలు ప్రజల ముందుకు ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్తున్న ప్రజా ప్రతిభ యొక్క ప్రాముఖ్యత అని తెలియచెప్పొచ్చు. అనంతరం తాటికొండ బుగ్గ రాముడు మాట్లాడుతూ ప్రజా ప్రతిభ దినపత్రికలో జిల్లాలోని వార్తలు నీతి నిజాయితీగా ఉంటాయి. అభివృద్ధిని తెలియజేస్తూ ప్రజా సమస్యలు తెలియపరుస్తూ రాజి లేని వార్తలు రాయాలని సూచించారు. సమాజంలో జరిగే ప్రతి కార్యక్రమాలను ప్రజలకు తెలియపరచాలి అదే పాత్రికేయులకు ఉండాల్సిన లక్షమని తెలియజేశారు.పత్రిక దిన దిన అభివృద్ధి లోకి నడవాలని కోరుకుంటున్న అని చెప్పుకొచ్చారు. ప్రజా ప్రతిభ దినపత్రిక కు మా వంతు కావాల్సిన సహకారాన్ని అందిస్తామని తెలియజేశాడు. ప్రజా ప్రతిభ దినపత్రిక నంద్యాల డివిజన్ ఇంచార్జి మాట్లాడుతూ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతూ అలుపెరుగని పోరాటం చేస్తూ వార్తలను నిర్భయంగా నిష్పక్షపాతంగా ఎప్పటికప్పు డు ప్రజలకు చేరవేస్తూ ప్రజల మన్నలను లను పొందిన ప్రజా ప్రతిభ దినపత్రికను ముమ్ముందు ఆశీర్వదిస్తారని జిల్లా డివిజన్ ఇన్చార్జి తెలియజేశారు. నూతన సంవత్సర క్యాలెండర్ను వివిధ కార్యాలయాల్లో డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. ఈ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో 38వ వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గ రాముడు మరియు కార్యకర్తలు, పాత్రికేయులు అజయ్ కుమార్,శ్రీనివాసులు, వెంకటరాముడు,అబ్దుల్ కరీం పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ అనుమతి పొందిన

# విత్తనాలు మాత్రమే శుద్ధి చేయాలి.!





## విత్తన శుద్ధి కేంద్రాలు తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10:** నంద్యాల పట్టణంలో వ్యవసాయ శాఖ అనుమతి పొందిన విత్తనాలు మాత్రమే శుద్ధి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ తనిఖీలో భాగంగా శ్రీ శ్రీ భారతి సీడ్స్, న్యూ వెంకటేశ్వర సీడ్స్ , వినాయక ఆగ్రో ఇండస్ట్రీస్ లో పలు రిజిస్టర్ లు, పత్రాలు, కంపెనీల స్టాక్ లను పరిశీలించడం జరిగింది.తర్వాత జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన కంపెనీల ప్రత్తి విత్తనాలు మాత్రమే ప్రాసెసింగ్ చెయ్యాలని అన్నారు. ప్రతీ గోడౌన్ యందు విత్తన నిల్వల స్టాక్ బోర్డు ఏర్పాటు చేసి ప్రతీ రోజు అప్డేట్ చెయ్యాలని, కంపెనీల నుండి వచ్చిన ప్రత్తి విత్తనాలు మరియు తిరిగి కంపెనీకి పంపే ప్రత్తి విత్తనాల నిల్వలను కంపెనీ వారిగా రిజిస్టర్ నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాల యజమానులు అందరూ ప్రత్తి ప్రాసెసింగ్ చేసిన తర్వాత వచ్చే వ్యర్థ లను ఈటీవీ ప్లాంట్ ద్వారా శుద్ధి చెయ్యాలని తెలియచేశారు. ప్రతీ నెలా శుద్ధి చేసిన విత్తన స్టాక్ నిలువల రిపోర్ట్ ని కంపెనీల వారీగా మండల వ్యవసాయ అధికారి ,నంద్యాల వారి ద్వారా జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల వారికి అందచేయాలని సూచించడం జరిగింది. అదేవిధంగా విత్తన చట్టం 1966 కి అనుగుణంగా విత్తన శుద్ధి కేంద్రాల యజమానులు వ్యాపార లావాదేవీలు నిర్వహించాలని లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు గారు పాల్గొన్నారు.





# అట్టహాసంగా జేఎన్టీయుూాప క్రీడలు ప్రారంభం.








**ఆంధ్ర ప్రగతి పాణ్యం, జనవరి10:**
జేఎన్టీయూఏ అనంతపురం 13వ అంతర్ కళాశాల క్రీడలు ప్రారంభమయ్యాయి. శనివారం పాణ్యం మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన క్రీడలను జేఎన్టీయూఏ ఉపకులపతి డాక్టర్ హెచ్ సుదర్శరావు ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ క్రీడల్లో జేఎన్టీయూ అనంతపురం పరిధిలోని 40 కళాశాలలకు చెందిన 2200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీ, రగ్బీ, ఫుట్బాల్, బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, వాలీబాల్, త్రోబాల్ అంశాలలో క్రీడలు నిర్వహిస్తున్నట్లు క్రీడలు ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ విద్యార్థులు క్రీడల్లో రాణించలేరన్న అపోహను తొలగించడాని ఈ క్రీడలను ప్రారంభించామన్నారు. ప్రొఫెషనల్ కళాశాలల విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి నింపాలన్నదే క్రీడల ధ్యేయమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ కంపెనీలో ఉద్యోగం పొందాలన్నా చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యమిస్తున్నాయన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన, మానసిక ధైర్యం పొందుతాయన్నారు. జేఎన్టీయూఏ క్రీడా మండలి కార్యదర్శి డాక్టర్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ పరిధిలోని క్రీడాకారులు క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి వారికిచ్చే శిక్షణ తదితరాల సౌకర్యాల కోసం ఈ ఏడాది రూ. 26 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. క్రీడలకు పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించారు. విద్యతో పాటు క్రీడలకు కళాశాల ప్రాధాన్యమిస్తున్నట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం శాంతి రాముడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయ చంద్రప్రసాద్, ఎండి శివరాం, డైరెక్టర్ అశోక్ కుమార్, కోఆర్డినేటర్లు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది, కర్నూలు పోలీస్ అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.







# లూయిస్ బ్రెయిలీ జన్మదిన సందర్భంగా
## సహాయం అందించిన గోళ్ల రాజేష్.

**కళ్ళు కనపడనీ అంధులకు ఆదర్శం లూయిస్ బ్రెయిలీ : డాక్టర్ రామకృష్ణారెడ్డి**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10:** స్పందన బ్లైండ్ పీపుల్ బ్లైండ్ పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని వివేకానంద ఆడిటోరియంలో లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు ముఖ్య అతిథులుగా విచ్చేసి నడాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కళ్ళు కనపడని అంధులకు ఆశాజ్యోతి ఆదర్శనీయుడు మనము ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో మంచి పేరు సంపాదించుకోవాలని అలాగే జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి కేక్ కట్ చేసి అందరికీ అందరికీ నోరు తీపి చేయడం జరిగింది. స్పందన బ్లైండ్ పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా గోళ్ల రాజేష్ సామాజికవేత్త 62000 రూపాయలు చెక్కులను నిరుపేద బ్లైండ్ పీపుల్ అందించారు ఇండస్ హాస్పిటల్ డాక్టర్ క్రాంతి కుమార్ డాక్టర్ కృష్ణవేణి కౌన్సిలర్ శ్యాంసుందర్ గుప్తా శ్యాంసుందర్ లాల్ సామాజిక కార్యకర్త స్వాతి మధుర స్వీట్స్ అధినేత లింగారెడ్డి కిచెన్ గార్డెన్ అధినేత గంగిశెట్టి దీపక్ ఎక్సైజ్ సూపర్నెంట్ రవికుమార్ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధినేత దస్తగిరి రెడ్డి సహాయ సహకారాలతో 200 మందికి నిరుపేద బ్లైండ్ పీపుల్ దుస్తులు మరియు సర్టిఫికెట్స్ ఫైల్స్ అంజి ఇవ్వడం జరిగింది. స్పందన బ్లైండ్ పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గిద్దలూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు గత 15 సంవత్సరాలుగా కళ్ళు కనపడని అంధులకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ వారి విద్య ఉపాధి ఉన్నత ఆశయాల కోసం పనిచేస్తుందని భవిష్యత్తులో కూడా మీ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో స్పందన బ్లైండ్ పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుర్రప్ప నాగేశ్వరరావు ప్రతాపరెడ్డి డిజేబుల్ రైట్స్ వెల్ఫేర్ అధ్యక్షులు మస్తాన్ వలి కిరణ్ కుమార్ వికలాంగుల ఆదరణ సమితి అధ్యక్షులు మర్యాదాసు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# చదవని విద్యార్థులకు సర్టిఫికేట్లు జారీ చేస్తున్న
# అక్రమార్కులపై పోలీస్ స్టేషన్, కోర్టులలో పిర్యాదు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10:**
నంద్యాల జిల్లా, శిరివెల్ల మండలంలో మండల ప్రాథమికోన్నత పాఠశాల ఇసుకపల్లెలో రికార్డు షీట్ నం: 112103ను మరియు అడ్మిషన్ రిజిస్టర్ నం : 42ను టాంపరింగ్ చేసి పాత రికార్డుపై వైట్నర్ వేసి చెరిపి, క్రొత్తగా పూల దేవయ్యకు జారీ చేయడమే కాకుండా జెన్యూన్ సర్టిఫికేట్ జారీ చేయడం వల్ల ఇసుకపల్లి స్కూల్ లో చదవని విద్యార్థి పూల దేవయ్యకు అక్రమంగా జారీ చేసిన సర్టిఫికేట్ ద్వారా అటెండర్ ఉద్యోగం ఇవ్వడం జరిగింది. అందుకు బాద్యులైన అప్పటి స్కూల్ స్టాఫ్ రామిరెడ్డి, మల్లేశ్వర్, రాజశేఖర్ మరియు లబ్ధిపొందిన పూల దేవయ్య అప్పటి యం.ఈ.ఓ లపై చర్యలు తీసుకోవాలని 05.11.2016 తేదిన బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టర్, ఆర్జేడి కడప, కర్నూలు డిఈఓ లకు పిర్యాదు చేయడమే కాకుండా, 04.11.2016 తేదిన శిరివెల్ల పోలీస్ స్టేషన్లో కూడా పిర్యాదు చేసినట్లు బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ తెలిపారు.జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు బహిరంగ విచారణ చేయకుండా, రహస్యంగా విచారణ చేసి 11.07.2019 తేదిన మల్లేశ్వర్ ను సస్పెండ్ చేస్తూ, 16.09.2019 తేదిన గుల్లదుర్తి హైస్కూల్ హెచ్.ఎం రామిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఆర్జేడి కడప వారికి కర్నూలు డిఈఓ లేఖ వ్రాసి మరచిపోయారు. ఆర్జేడి కార్యాలయంలో పైరవీలకు పాల్పడి నేటికి రామిరెడ్డిపై చర్యలు తీసుకోకుండా, పులదేవయ్య ఉద్యోగం విషయంలో చర్యలు తీసుకోకుండా, అప్పటి ఇసుకపల్లి హెచ్.ఎం లపై, శిరివెల్ల యం.ఈ.ఓ లపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా కాలయాపన చేస్తూ ఉండడం దేనికి సంకేతమో చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రికార్డు షీట్లపై, అడ్మిషన్ రిజిస్టర్లపై వైట్నర్ వేసి టాంపరింగ్ చేసిన వారిని గుర్తించి, వారిపై విద్యాశాఖాదికారులే పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయాలి. నేరపూరితమైన అంశాన్నివిద్యాశాఖ అధికారులు చూసి కూడా చూడనట్లు కళ్ళున్న కబోదుల్లా నటించడం, అప్పటి ఇసుకపల్లి స్కూల్ హెచ్.ఎం లపై యం.ఈ.ఓ లపై చర్యలు తీసుకోకుండా విద్యాశాఖాదికారులు మౌనం పాటించడం అత్యంత శోచనీయం అన్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి చూస్తే తప్పుడు పనులు, నేరాలు చేసుకోండి అంటూ ప్రోత్సహిస్తున్నట్లుగా




ఉందన్నారు. అంతేకాకుండా ఈ విషయంలో శిరివెల్ల పోలీస్ స్టేషన్లో 12.11.2016 తేదిన క్రైమ్ నం: 222/2016 గా ఇండియన్ పీనల్ కోడ్ 420, 465, 471 రెడ్విత్ 34 సెక్షన్ల క్రింద రామిరెడ్డి, పులదేవయ్య, మల్లేశ్వర్, రాజశేఖర్ లపై కేసు నమోదు చేసి, 30.06.2018 తేదిన ఆళ్లగడ్డ న్యాయస్థానంలో ఛార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు.ఆళ్లగడ్డ న్యాయస్థానంలో విచారణ జరుగుచున్న సమయంలో రామిరెడ్డి, పులదేవయ్య, మల్లేశ్వర్, రాజశేఖర్ లకు సంభంధించిన లాయర్లు వింత వాదనలు చేయడం జరిగింది.
అవి ఏమిటంటే :- స్కూల్ రికార్డులు టాంపరింగ్ జరిగితే ఆ స్కూల్ హెచ్.ఎం లు లేదా పర్యవేక్షణ అధికారులుగా ఉన్న వారు మాత్రమే పోలీస్ స్టేషన్లో, కోర్టులలో పిర్యాదు చేయాలి. భారతదేశంలో నివసించే సాధరణ పౌరులు పిర్యాదు చేయకూడదు అంటూ వ్యాక్యలు చేయడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. అంతేకాకుండా రికార్డు టాంపరింగ్ చేసిన వారిపై గత తొమ్మిది సంవత్సరాలుగా విద్యాశాఖాధికారులు నేటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు కావున రామిరెడ్డి, పులదేవయ్య, మల్లేశ్వర్, రాజశేఖర్ లు నేరం చేసినట్లు కాదని వాదనలు వినిపించారని తెలిపారు.ఇకనైనా ఇసుకపల్లె స్కూల్లో రికార్డులు టాంపరింగ్ చేసి నేరానికి పాల్పడిన బాద్యులపై, అక్రమంగా లబ్ది పొందిన వారిపై అందుకు సహకరించి, నేరపూరిత అంశాన్ని దాచిన ఇసుకపల్లె స్కూల్ హెచ్.ఎం లపై మరియు పర్యవేక్షణ అధికారులుగా ఉన్న శిరివెల్ల యం.ఈ.ఓ లపై పోలీస్ స్టేషన్ లో, కోర్టులలో పిర్యాదు చేయాలని రాష్ట్ర, ప్రాంతీయ, జిల్లా విద్యాశాఖాధికారులను బహుజన టీచర్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేస్తుందని తెలిపారు. లేనిపక్షంలో నేరం చేసిన వారిని తప్పించాలని, నేరాలు చేసేందుకు ప్రోత్సహిస్తున్నట్లుగా, విదులపట్ల నిర్లక్షం వహిస్తూ కాలయాపన చేస్తున్నట్లుగా భావించి రాష్ట్ర, ప్రాంతీయ, జిల్లా విద్యాశాఖాధికారులపై ఉన్నత న్యాయస్థానంలో పిర్యాదు చేయడం జరుగుతుందని తెలియజ 112103ను మరియు అడ్మిషన్ రిజిస్టర్ నం : 42ను టాంపరింగ్ చేసి పాత రికార్డుపై వైట్నర్ వేసి చెరిపి, క్రొత్తగా పూల దేవయ్యకు జారీ చేయడమే కాకుండా జెన్యూన్ సర్టిఫికేట్ జారీ చేయడం వల్ల ఇసుకపల్లి స్కూల్ లో చదవని విద్యార్థి పూల దేవయ్యకు అక్రమంగా జారీ చేసిన సర్టిఫికేట్ ద్వారా అటెండర్ ఉద్యోగం ఇవ్వడం జరిగింది. అందుకు బాద్యులైన అప్పటి స్కూల్ స్టాఫ్ రామిరెడ్డి, మల్లేశ్వర్, రాజశేఖర్ మరియు లబ్ధిపొందిన పూల దేవయ్య అప్పటి యం.ఈ.ఓ లపై చర్యలు తీసుకోవాలని 05.11.2016 తేదిన బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టర్, ఆర్జేడి కడప, కర్నూలు డిఈఓ లకు పిర్యాదు చేయడమే కాకుండా, 04.11.2016 తేదిన శిరివెల్ల పోలీస్ స్టేషన్లో కూడా పిర్యాదు చేసినట్లు బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ తెలిపారు.జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు బహిరంగ విచారణ చేయకుండా, రహస్యంగా విచారణ చేసి 11.07.2019 తేదిన మల్లేశ్వర్ ను సస్పెండ్ చేస్తూ, 16.09.2019 తేదిన గుల్లదుర్తి హైస్కూల్ హెచ్.ఎం రామిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఆర్జేడి కడప వారికి కర్నూలు డిఈఓ లేఖ వ్రాసి మరచిపోయారు. ఆర్జేడి కార్యాలయంలో పైరవీలకు పాల్పడి నేటికి రామిరెడ్డిపై చర్యలు తీసుకోకుండా, పులదేవయ్య ఉద్యోగం విషయంలో చర్యలు తీసుకోకుండా, అప్పటి ఇసుకపల్లి హెచ్.ఎం లపై, శిరివెల్ల యం.ఈ.ఓ లపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా కాలయాపన చేస్తూ ఉండడం దేనికి సంకేతమో చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రికార్డు షీట్లపై, అడ్మిషన్ రిజిస్టర్లపై వైట్నర్ వేసి టాంపరింగ్ చేసిన వారిని గుర్తించి, వారిపై విద్యాశాఖాదికారులే పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయాలి. నేరపూరితమైన అంశాన్నివిద్యాశాఖ అధికారులు చూసి కూడా చూడనట్లు కళ్ళున్న కబోదుల్లా నటించడం, అప్పటి ఇసుకపల్లి స్కూల్ హెచ్.ఎం లపై యం.ఈ.ఓ లపై చర్యలు తీసుకోకుండా విద్యాశాఖాదికారులు మౌనం పాటించడం అత్యంత శోచనీయం అన్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి చూస్తే తప్పుడు పనులు, నేరాలు చేసుకోండి అంటూ ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందన్నారు.అంతేకాకుండా ఈ విషయంలో శిరివెల్ల పోలీస్ స్టేషన్లో 12.11.2016 తేదిన క్రైమ్ నం: 222/2016 గా ఇండియన్ పీనల్ కోడ్ 420, 465, 471 రెడ్విత్ 34 సెక్షన్ల క్రింద రామిరెడ్డి, పులదేవయ్య, మల్లేశ్వర్, రాజశేఖర్ లపై కేసు నమోదు చేసి, 30.06.2018 తేదిన ఆళ్లగడ్డ న్యాయస్థానంలో ఛార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు.ఆళ్లగడ్డ న్యాయస్థానంలో విచారణ జరుగుచున్న సమయంలో రామిరెడ్డి, పులదేవయ్య, మల్లేశ్వర్, రాజశేఖర్ లకు సంభంధించిన లాయర్లు వింత వాదనలు చేయడం జరిగింది. అవి ఏమిటంటే :- స్కూల్ రికార్డులు టాంపరింగ్ జరిగితే ఆ స్కూల్ హెచ్.ఎం లు లేదా పర్యవేక్షణ అధికారులుగా ఉన్న వారు మాత్రమే పోలీస్ స్టేషన్లో, కోర్టులలో పిర్యాదు చేయాలి. భారతదేశంలో నివసించే సాధరణ పౌరులు పిర్యాదు చేయకూడదు అంటూ వ్యాక్యలు చేయడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. అంతేకాకుండా రికార్డు టాంపరింగ్ చేసిన వారిపై గత తొమ్మిది సంవత్సరాలుగా విద్యాశాఖాధికారులు నేటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు కావున రామిరెడ్డి, పులదేవయ్య, మల్లేశ్వర్, రాజశేఖర్ లు నేరం చేసినట్లు కాదని వాదనలు వినిపించారని తెలిపారు. ఇకనైనా ఇసుకపల్లె స్కూల్లో రికార్డులు టాంపరింగ్ చేసి నేరానికి పాల్పడిన బాద్యులపై, అక్రమంగా లబ్ది పొందిన వారిపై అందుకు సహకరించి, నేరపూరిత అంశాన్ని దాచిన ఇసుకపల్లె స్కూల్ హెచ్.ఎం లపై మరియు పర్యవేక్షణ అధికారులుగా ఉన్న శిరివెల్ల యం.ఈ.ఓ లపై పోలీస్ స్టేషన్ లో, కోర్టులలో పిర్యాదు చేయాలని రాష్ట్ర, ప్రాంతీయ, జిల్లా విద్యాశాఖాధికారులను బహుజన టీచర్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేస్తుందని తెలిపారు. లేనిపక్షంలో నేరం చేసిన వారిని తప్పించాలని, నేరాలు చేసేందుకు ప్రోత్సహిస్తున్నట్లుగా, విదులపట్ల నిర్లక్షం వహిస్తూ కాలయాపన చేస్తున్నట్లుగా భావించి రాష్ట్ర, ప్రాంతీయ, జిల్లా విద్యాశాఖాధికారులపై ఉన్నత న్యాయస్థానంలో పిర్యాదు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

